


# సంధ్యా సమాగమం

అమరమిత్ర

రామయ్య మేస్టారు వచ్చారని తెలిసింది. వారిని కలుసుకునేందుకు వెళ్దామనుకొన్నాను. కాని ఆరోజు తీరిక చిక్కలేదు. మర్నాడు ఉదయం బయలుదేరాను.

మాస్టరుగారి స్వగ్రామం ఇదే అయినా, ఇక్కడ వారికి ఆశ్రయం కల్పించుకోవటానికి తగిన యిల్లు కూడ లేదు. ఉన్న ఇల్లు చాల కాలం క్రితమే తమ్ముడి కొడుకు రామారావుకు వ్రాసి యిచ్చేశారు. వాళ్లు అంతా అమ్ముకొని నైజాం పోయి స్థిరపడ్డారు. రామారావు ఎంతగా కోరినా మాస్టారు అక్కడికి వెళ్లి వాళ్లతో ఉండి పోవటానికి అంగీకరించలేదు. ఊళ్లో బంధువులు ఎవరూ లేరు. దూరపు బంధువు లెవరైనా ఉన్నా వాళ్లు శిష్యులకంటె సన్నిహితులు కారు. ఎంత సన్నిహితులైనా ఇతరుల ఇళ్లలో బస చేయటానికి మాస్టారు ఒప్పుకోరు. జీవితమంతా బడివంతులు గానే గడిపారు. రిటైరయిపోయిన తర్వాత కూడ ఉద్యోగం చేస్తున్నారు. వృద్ధాప్యంలో, నా అనేవా ళ్లెవరూ లేక అలా జీవితం గడపటంలో ఎంత క్లేశం ఉన్నదో ఊహకు అందటంలేదు.

మాస్టారు సత్రంలోనే బస చేశారని రాఘవేంద్ర చెప్పాడు. సత్రం—గుమాస్తా సీతారామయ్య కూడ మాస్టారి పూర్వ శిష్యులలో ఒకడే! ఎంత మంది ఉన్నారో, ఎక్కడెక్కడ, ఏయే పదవుల్లో ఉన్నారో వారి శిష్యులు!

సత్రందగ్గరే సీతారామయ్య కన్పిం చాడు. మాస్టార్ని గురించి అడిగాను. ఏ గదిలో ఉన్నారో చెప్పాడు. గది దగ్గరకు వెళ్లి పిల్చాను. సమాధానం రాలేదు. తలుపులు దగ్గరగా వేసి ఉన్నవి. ఒకటికి రెండుసార్లు మళ్లీ పిల్చి, సమా ధానం రాకపోయేటప్పటికి తలుపు నెట్టి లోన ప్రవేశించాను.

మేస్టారు మంచంమీద పడుకొని ఉన్నారు. గోడకున్న చిన్ని దీపం ఇంకా వెలుగుతూనే ఉన్నది. సమీపించి చూశాను. కళ్లు మూసుకొని పడి ఉన్నారు. శ్వాస వేగంగా, బరువుగా సాగుతున్న ట్లనిపించింది. మళ్లీ పిల్చాను. సమాధానం లేదు. జాగ్రత్తగా పరికించి చూస్తే వారి స్థితి కొంచెం అసామాన్యంగా ఉన్నట్లనిపించింది. ఆరోగ్యం బాగా లేదేమోనని అనుకొన్నాను. ముఖం కూడ కొంచెం కంది ఉన్నట్లు కన్పించింది. వారి నుదురు చేతో స్పర్శించాను. జ్వరతాపం అమితంగా ఉన్నది. వారు స్పృహ లేకుండా పడిఉన్నారు!

ఒక క్షణం అలాగే విమూఢునిలాగా ఉండి పోయాను. అర్థంకాని ఆవేదన పిచికలా హృదయ కుహరంలో సుడులు తిరిగింది. వారి స్థితికి నాకు ఏడుపు వచ్చినంత పనైంది. అతి ప్రయత్నం మీద నన్ను నేను నిగ్రహించుకొని బయటికి వచ్చాను. సీతారామయ్య కొరకు చూస్తే అతను కన్పించలేదు. ఆ సమీపంలోనే ఒక పిల్లవాడు కన్పిస్తే అతని ద్వారా రాఘవేంద్రకు కబురు పంపాను.

తిరిగి లోపలికి వచ్చాను. పరిస్థితి అలాగే ఉన్నది. దీపం తీసేసి కిటికీ తలుపులు పూర్తిగా తెరిచాను. చల్లటి గాలి వీచింది. గదిలో వ్యాపిం చిన ఆ గాలి స్పర్శ కూడా నా ఆవేదనను ఇనుమ డింప జేసింది. నా ఆవేదనంతా కన్నీటి రూపంలో బయట పడింది.

ఎప్పటినుండి మేస్టారి స్థితిలో ఉన్నారో అనే భావం నన్ను కృంగదీసింది. ఆలనా పాలనా చూసే వారు లేరు. మంచీ, చెడూ కనుక్కునేవారు లేరు. ఆశ్రయం, ఆదరణ, సేవ, శుశ్రూష, వారికి తగినట్లు లభించే ఆస్కారం లేదు. అయినా వారు

21-వ పేజీ చూడండి



## ధనుస్సు:

**(మూల, పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 పా)**

మీ ఆలోచనలకు వెంటనే ఒక స్థితి ఏర్పడదు వృత్తిలో మీ ధర్మాన్ని నిర్వర్తించుకొంటారు కాని, లోపాలను వెతకడానికి ప్రయత్నించేవారు ఉంటారు ధనాదాయం మామూలుగా ఉంటుంది బంధువర్గంలో మంచి పేరు వస్తుంది కోర్టు, కచేరీలలో మీ మాటకు ఎదురు ఉండదు దుబారా ఖర్చులు ఏర్పడుతవి రాజకీయాలలో గౌరవస్థానం లభిస్తుంది పిల్లలమూలంగా సుఖ, సంతోషాలు లభిస్తవి. ప్రయాణాలు ప్రస్తుతానికి వాయిదా వేసుకొనటం మంచిది అపవాదులు రాగలవనే భయం తీరిపోతుంది వారాంతంలో అనారోగ్యం చేస్తుంది 21, 22 తేదులలో లాభవార్తలు, కార్యసిద్ధి

*    *    *

## మకరం:

**(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)**

లోగడ ఆగిపోయిన వ్యాపారవృద్ధి ప్రయత్నాలు క్రమక్రమంగా మంచిస్థితికి తీసుకొని రాగలుగుతారు పోటీ మాత్రం అధికంగానేఉంటుంది సమయంలో ధన సహాయం మాత్రం లభిస్తూ ఉంటుంది మీ ఆరోగ్యం సరిగా ఉండదు ఒక సమయంలో చేతికందిన ఫలితాన్ని ఇతరుల మాటలు నమ్ముకుని ఒదులుకొనటం జరుగుతుంది మొత్తం మీద ఈ వారం ఆర్థికస్థితి బాగుంటుందనే చెప్పాలి కుటుంబంలో శుభ పుణ్య కార్యాలవల్ల శ్రమ, ఖర్చులు పెరుగుతవి శారీరకంగా శ్రమ తగ్గించు కొని, మీ ఆరోగ్యాన్ని కాపాడుకొనండి 26, 27 తేదులలో నిరుత్సాహ సూచనలు, సంచారము, ధన వ్యయము

## కుంభం.

**(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)**

మీరు చెప్పేది యధార్థమే కాని, ఇతరుల మనస్సుకు బాధ కలుగకుండా చూచుకొనటం అవసరం సంఘంలో పలుకుబడి, గౌరవము బాగుంటవి నిదానంగా అన్ని వ్యవహారాలు చక్కబరచుకొంటారు కుటుంబంలో శుభకార్యాలు జరుగుతవి ఏ పని చేసినా, దూరదృష్టితో ప్లాను వేయగలుగుతారు అధికారులతో మాటలు పెరగకుండా జాగ్రత్త వహించండి మీ క్రింద పనిచేసేవారిని నమ్మి, అశ్రద్ధగా ఉండతగిన సమయంకాదు ధనాదాయం—మీరు అనుకున్నంతగా పెరగకపోవచ్చు. కాని, నిరుత్సాహం చెందవలసిన సమయం కాదు దూరమందున్న స్నేహితులవద్దనుంచి సంతోష వార్తలు తెలుస్తవి 24, 25 తేదులలో గౌరవం, అధికారుల మైత్రి

## మీనం:

**(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)**

అనేక విషయాలలో మీ కోర్కెలు సఫలం అవుతవి డబ్బుమాత్రం లెక్క చూడకుండా వాడవలసి ఉంటుంది వృత్తిలో కార్యసిద్ధి, హోదా లభిస్తుంది తోటివారికి మీ శక్తికిమించి సహాయం చేయగలుగుతారు స్నేహితులలో ఒకరిద్దరు నిష్ఠుర ప్రసంగాలతో బాధిస్తారు కాని, వారి మాటను పట్టించుకొనవలసిన అవసరం ఉండదు అనుభవంలేని పనులలో తొందరపడి ప్రవేశించవద్దు కుటుంబంలో స్వల్ప విషయాలలో మాట పట్టింపులు వస్తూ ఉంటవి మొత్తంమీద మీ ఆర్థికస్థితి బాగుంటుంది శ్రమపడి, ఒక్కొక్క వ్యవహారంలోను విజయం పొందగలుగుతారు 21, 22 తేదులలో శుభ ప్రసంగాలు, విశేషంగా ధనలాభం, శ్రమ.

★

---

# సంధ్యా సమాగమం

28-వ పేజీ తరువాయి

ఈ గ్రామంపై ఉన్న మమతను విడిచిపెట్టలేరు ప్రతి ఉగాదినాడు వారు విధిగా ఈ ఊళ్లో ఉండాల్సిందే ముఖ్యమైన శిష్యుల ఇండ్లకు వెళ్లి వాళ్లందరినీ ఆశీర్వదించి, వాళ్లతో సంతోషంగా కాలం గడపాల్సిందే! సన్నిహితులైనప్పటి నుండి శిష్యుల్ని కులమత వివక్షణ లేకుండా పుత్రాభిమానంతో ఆదరించి ఆప్యాయత చూపే మేస్టారు ఈనాడు ఇలాంటి స్థితిలో ఉన్నందుకు నా మనస్సు క్షోభించింది

మేస్టారికి కొద్దిగా స్పృహ వస్తున్నట్లున్నది ఏమి చేయాలో తోచని అయోమయావస్థలో ఉన్నాను వారికి మందూ మాకూ, ఆహార పానీయాలను గురించిన ఏర్పాటు ఎలా చేయాలో అర్థం కావటంలేదు

మేస్టారు మూలుగుతున్నారు! వారి కెలాంటి బాధ ఉన్నదో, ఎంత కష్టపడుతున్నారో అనే ఊహ చాల బాధిస్తున్నది వారు మెల్లగా కళ్లు తెరిచారు అర్థంకాని చూపుతో చూశారు కళ్లు ఎర్రగా ఉన్నై చూస్తుండగానే కొలకుల నుండి కన్నీళ్లు జారినై మాస్టారు ఏడుస్తున్నారా?

"అయ్యో!" అని ఆక్రోశించింది నా హృదయం

"మాస్టారూ!" అని పిల్చాను

వారేమీ విన్నట్లు, గుర్తించినట్లు స్ఫురించ లేదు అలా చూస్తుండగానే వారికి స్పృహ తప్పింది వారి స్థితిలో ఎంత దైన్యం నిండి నిబిడీకృతమై ఉన్నదో గమనిస్తున్న కొద్దీ నాలోని ఆవేదన పెల్లుబక సాగింది

ఇంతలో రాఘవేంద్ర, సీతారామయ్యా కలసి వచ్చారు రాఘవేంద్ర మాస్టారి స్థితి చూసి బాధపడ్డాడు వెంటనే బయలుదేరి డాక్టర్ అన్సారి దగ్గరకు వెళ్లాడు—డాక్టర్ అన్సారి కూడ మాస్టారి అసంఖ్యాక శిష్యులలో ఒకడు మాస్టారి అభిమానానికి పాత్రుడైనవాడు

ఒక అరగంటలో రాఘవేంద్ర, డాక్టర్ అన్సారి వచ్చారు వాళ్లతో కలసి మున్సిపాలిటీలో గుమాస్తాగా ఉన్న మాధవరావు, వ్యాపారం చేస్తున్న అక్కుభొట్ల, మరో యిద్దరూ వచ్చారు

అందరూ మాస్టారి స్థితికి బాధ వ్యక్తం చేశారు తెల్లగా పండిన శిరోజాలు, ముడుతలు పడిన ముఖం, శుష్కించిన కాయం, ఎవరికైనా భక్తి ప్రపత్తులను కలిగిస్తాయి

డాక్టర్ అన్సారి ఏదో ఒక ఇంజక్షనిచ్చాడు స్పృహ వస్తే యివ్వవలసిందిగా చెప్పి, కొన్ని బిళ్లలు కూడ యిచ్చాడు తిరిగి ఒంటిగంటకు వస్తానని చెప్పి వెళ్లిపోయాడు / అతనితో రాఘవేంద్ర కూడ వెళ్లాడు ఆఫీసునుండి సాయంకాలం వచ్చినప్పుడు కలుస్తా నన్నాడు మిగతా వాళ్లు కూడా ఒక్కొక్కరే వెళ్లిపోయారు నే నొక్కడనే మిగిలాను

సీతారామయ్య తెప్పించిన కుర్చీ, మంచం దగ్గరగా వేసుకొని కూర్చున్నాను మాస్టరుగారి జీవితాన్ని గురించిన అనేక ఘట్టాలు తలుపుకు రాసాగినై

సెకండరీగ్రేడ్ టీచర్‌గా జీవితం ప్రారంభించి బి ఏ, బి యిడి, అయి స్థానిక పాఠశాలలోనే ఉద్యోగం చేశారు నాకు గుర్తున్నంతవరకూ ఎక్కడా మారినట్లు లేదు రిటైరయ్యే వరకూ అక్కడే ఉద్యోగం చేశారు రిటైరయిన తర్వాత ఒకటి రెండు చోట్ల, దూర ప్రాంతంలో ఉద్యోగం చేశారు గత రెండు సంవత్సరాల నుండి ఒక ట్యుటోరియల్ కాలేజీలో ఉద్యోగం చేస్తున్నారు

జీవిక సముపార్జించుకోవటమే గాక, ఇంటి దగ్గర ప్రతి పనీ వారే చేసుకోవాలి. ఈనాడు వారికి 'నా' అనుకోతగినవారెవరూ లేరు కాని, వారంటే ప్రాణం విడిచే శిష్యులు చాలమంది ఉన్నారు ఎంత ఉన్నా, కేవలం ఈ శిష్యుల అభిమానం వలన వారికి కావలసిన శుశ్రూష, సహాయం, ఆదరణ సమకూరకలవని భావించటం కష్టం

ఒకప్పుడు మాస్టారు గృహస్థులే కాని, వారి వైవాహిక జీవితం మూన్నాళ్ల ముచ్చటే అయింది పెళ్లయిన మూడోఏట ఒక పిల్లవాడు కలిగాడు ప్రసవానంతరమే భార్య కన్నుమూసింది పిల్లవాడు సుబ్బులు పది సంవత్సరాలు పెరిగాడు మాతో బాటే చదివేవాడు ఒకరోజు, కొంతమంది అల్లరి పిల్లలతో కలసి స్నానం చేయటానికి పెద్ద కాలవకు వెళ్లాడు అక్కడ ఏమి జరిగిందో, ఎలా జరిగిందో తెలియదు సుడిగుండంలో చిక్కుకున్నా డన్నారు రెండోరోజు పదిహేను మైళ్ల దూరాన ఉన్న లాకు దగ్గర దొరికింది వాడి శవం! అంతే! దీనితో మాస్టరుగారి జీవితంలో ముచ్చట్లు మురిపాలు అన్నీ తీరినట్లయిపోయినై!

రిటైరయి, పిత్రార్జితంగా లభించిన సగం యిల్లూ తమ్ముడి ఏకైకపుత్రుడు రామారావుకు వ్రాసి యిచ్చారు ప్రావిడెంట్ ఫండ్ చేత బుచ్చుకుని దేశంమీదికి బయలుదేరారు కొన్నాళ్లు తీర్థయాత్రలు చేశారు తర్వాత, మళ్లీ ఉద్యోగంలో చేరారు

నాకు తెలిసినంతవరకు—మాస్టారు అనేకమందికి అనేక రూపాల్లో చేతనైనంత సహాయం చేశారు, ఉపకారం చేశారు మాతోబాటు దాసు అనే హరిజన విద్యార్థి చదువుకొన్నాడు అతనికి ఆర్థిక సహాయం చేసి ఉన్నత విద్యకు అవకాశం కల్పించారు అనేక స్కాలర్‌షిప్పులు లభించేందుకు సహాయం చేశారు అతను అసిస్టెంట్ కలెక్టరుగా ఉద్యోగంలో చేరాడు ఇప్పుడు కేంద్ర ప్రభు

[illegible]లో సహాయ కార్యదర్శిగా ఉన్నాడు ప్రతి సంవత్సరాదికీ పార్సిల్ ద్వారా మాస్టరు గారికి కొత్త బట్టలు పంపి వారి ఆశీస్సులు పొందుతాడు తాను

ఇంకొకత మన్నాడు : రహ్మాన్ ! అత నిప్పుడు [illegible] శాఖలో ఉన్నతాధికారిగా ఉన్నాడు చిన్నప్పుడు, వాడు మాస్టరుగారి యింట్లోనే ఉండేవాడు ఎవరూ లేని అనాధ మాస్టరుగారే తను

# సంధ్యా సమాగమం

పండినదాంట్లోంచి వడికి కొంత పెట్టేవారు రెండు సంవత్సరాల క్రితం రహ్మాన్ ఇక్కడికి వచ్చాడు మాస్టరుగారిని, ఉద్యోగం చేయవద్దనీ, విశ్రాంతి తీసుకోమనీ, ప్రతి నెలా తాను వంద రూపాయలు పంపుతానని బతిమాలాడు

మాస్టారి కళ్లు గంగా యమున లైనై కాని, మాస్టారు ఒప్పుకోలేదు

“నేను రహ్మాన్‌ని గాక సుబ్బులునే అయి ఉన్నట్లయితే, మీ రిలా నిరాకరించగలిగేవారు కాదు నేనెంతటి అయోగ్యుడినో ఇవ్వాళ తెలుసుకున్నాను” లని ఏడుస్తూ వెళ్లిపోయాడు

ఆనాటి ఘట్టం చూసిన మా అందరి కళ్లూ చెమర్చినై మాస్టారు మళ్లా ఒక వారం వరకు మనిషి కాలేకపోయారు



"స్వాభిమానాన్ని పురస్కరించుకొని ఒక ఉత్తమ మానవుడి మనసును క్షోభింపజేశారు" అంటూ వాపోయారు వారు

వారు శిష్యుల్ని అలా హృదయపూర్వకంగా ప్రేమించారు అభిమానాన్ని, వాత్సల్యాన్ని చూపించి దురదృష్టవంతుల జీవితాలలోని లోటును తీర్చారు. కుల మతాలు వారికి నామ మాత్రాలే అయినవి. వారి శిష్యులు కూడ వారిని గౌరవించేవారు; పూజించేవారు. మేస్టారి సంస్కారమే మహోత్తమమైనట్టిది. వాత్సల్య కరుణా రసాలతో వారి హృదయం పవిత్ర సంగమ స్థానంలా భాసించేది!

వారు న్యాయం కొరకు పోట్లాడటం కూడ అబ్బురంగా ఉండేది. ఒకసారి ఒక విచిత్ర సంఘటన జరిగింది .... మేము స్కూల్ ఫైనల్ తరగతిలో ఉండగా మాతోబాటు నరసింహం అనే కళావంతుల కుర్రవాడొకడు చదువుతుండేవాడు. అతనికీ, రాఘవేంద్రానికీ ఒకరోజు తగాదా వచ్చింది. చూస్తుండగానే శ్రుతిమించి రాగాన పడింది.

"నీ భోగం వేషాలు నా దగ్గర చూపకు ...." అన్నాడు రాఘవేంద్ర.

అంతే! నరసింహం ముఖం పాలిపోయింది. ఒక్కక్షణంలో మళ్ళా జేవురించింది. బుసలు కొట్టాడు వాడు. కాలికున్న చెప్పు తీసి రాఘవేంద్రం ముఖంమీద కొట్టాడు నరసింహం. రాఘవేంద్రానికి ముక్కు పగిలి చొక్కా అంతా రక్తంతో తడిసింది. ఎర్రగా కారుతున్న రక్తం చూడగానే నరసింహం బెదిరి పారిపోయాడు. రాఘవేంద్ర బొబ్బలుపెట్టి ఏడ్వటం మొదలు పెట్టాడు. ఇదంతా హెడ్మాస్టరు గారికి తెలిసింది. వారు నరసింహాన్ని స్కూల్లోంచి సస్పెండ్ చేసి 'టి సి' ఇస్తానన్నారు.

ఈ విషయం తెలుసుకొని, నరసింహం తల్లి ఏడుస్తూ మా మేస్టారి దగ్గరికి వచ్చింది.

"చేతనైనంతవరకు పరువుగా బ్రతకాలని ప్రయత్నం చేస్తున్నాను బాబుగారు! వీడి చదువు ఈ ఏటితో పూర్తయితే కష్టాలు గట్టెక్కుతై అని గంపెడాసతో ఉన్నాను. ఈనాడు ఆశలన్నీ అడియాసలై పోయేట్లుగా ఉన్నై. తమరు కాపాడాలి ...." అంటూ మొరపెట్టుకొన్నది

మేస్టారు ఆమెకు అభయమిచ్చి పంపి, హెడ్మాస్టరు గారి దగ్గరకు బయలుదేరారు.

ఇంకొక నెల ఉంటే మాకు ప్రిపరేషను శలవలు యిస్తారు. ఈ నెల ఎలాగైనా మినహాయిస్తే నరసింహం పరీక్షకు వెళ్ళవచ్చు. హెడ్మాస్టరుగారి చర్యవల్ల వాడు పరీక్షకు వెళ్ళే అవకాశం లేదు. స్వతహాగా వాడు చాల తెలివి గలవాడు చురుకుగా ఉండేవాడు.

ఈ విషయాలన్నీ చెప్పి వాడిని పరీక్షకు పంపించమని అడిగారట మాస్టారు. కాని, హెడ్మాస్టరు గారు ఒప్పుకోలేదు.

మాస్టారికి కూడ సహనం తగ్గింది. కోపం వచ్చింది!

"నరసింహం కొట్టిన దెబ్బ మాకు కన్పించింది నరసింహానికి తగిలిన దెబ్బ మీరు చూడలేకపోయారు రాఘవకు శారీరకమైన దెబ్బే తగిలింది కాని ఆ నరసింహం! వాడి మనస్సుకు ఎలాంటి అఘాతం కలిగిందో తెలుసా మీకు? వాడి ఆత్మ ఎంత సంక్షుభితమయిందో గ్రహించగలరా? వాడేమిటి, చిన్న పిల్లవాడు అంతటి అవమానం కలిగితే మీరూ నేనూ కూడా అంతే! హితాహిత జ్ఞానం కోల్పోతాం! ఇది ఇంతటితో పోతుందనుకున్నారేమో! జాతంతా మేల్కొంటుంది ఊళ్లో కళావంతుల సంఘంలో అప్పుడే అలజడి ప్రారంభమైంది. ఇది మరీ పతాకస్థాయికి చేరుకోకుండా జాగ్రత్త వహించండి!" అన్నారట మా మేస్టారు.

ఆ దెబ్బతో హెడ్మాస్టరుగారు హడలిపోయారట! ఇంకా మిగిలిన నెల రోజులకు నరసింహంచేత 'సిక్ లీవ్' పెట్టించి, ఆ ఏడే వాణ్ణి పరీక్షకు పంపించారు.

నరసింహం తల్లి మళ్ళీ మాస్టరుగార్ని దర్శించి వారికి పాదాభివందనం చేసింది.

నరసింహం కూడ ఆఏడు పరీక్ష ప్యాసయ్యాడు. సర్వీస్‌కమీషన్ పరీక్షకు కూర్చుని నెగ్గి వెంటనే ఉద్యోగంలో చేరాడు. ఇప్పుడు వాడు గెజెటెడ్ ఆఫీసరు హోదాలో ఉన్నాడు.

---

గులాబీల వాసన ఘుమఘుమలాడుతుంది అని రాస్తే నువ్వు చెడ తిట్టావే ఎందుకుటా? ఒక రసికుడు మరో విమర్శకాగ్రేసరుని ప్రశ్నించాడు. "ఆ రాసిన వాడు పోయినసారి ఎలక్షనులో మా బావగారిని ఓడించిన పార్టీ వాడి మేనల్లుడని తెలిస్తే, నువ్వు ఈ ప్రశ్న వేయనే వేయవు." అనీ రెండోవాని సమాధానం.

సింహం (వాల్తేరు)

---

ఈనాటికీ నరసింహం తల్లి అదంతా మాస్టారి చలువే నని తలచుకొంటుంది.

ఆ మాస్టారు వీరే!

వీరే మా విద్యా గురువులు. మా నడవడిని, మా భావాలను మలచి మమ్మల్ని మనుష్యులనుగా తయారుచేసిన మహోదారులు. వీరు ఈనాడు ఇలాటి స్థితిలో ఉన్నారు.

"నాన్నా!" అంటూ మా పెద్దబ్బాయి కామేశం వచ్చాడు. మాస్టారి పట్ల నాకున్న భక్తిప్రపత్తులకు చిహ్నంగా ప్రథమ సంతానానికి వారి పేరే పెట్టుకున్నాను. ఆనాడు మాస్టారు గలాగలా నవ్వారు!

నా మనసు నావహించిన భారం కాలాని కేమీ పట్టలేదు. అది మనాయాసంగా సాగిపోతూనే ఉన్నది. అప్పుడే ఒంటిగంటైంది. అన్నారి రానేలేదింకా.

"అమ్మ భోజనానికి పిల్చుకు రమ్మంది. వీరేనా మీ మేస్టారు?" అని ప్రశ్నించాడు మా కామేశం.

"అవును బాబు. వీరే! ఇక్కడెవరూ లేరు. కాస్సేపాగి వెళ్దాం, ఉండు" అన్నాను.

"నువ్వొచ్చేదాకా నేను కూర్చుంటాలే నాన్నా. నువు భోంచేసిరా" అన్నాడు

వాడు నా కొడుకు ఇంకా పదో ఏడు నిండలేదు. నేను నా బాధ్యత నిర్వర్తించుకొనేందుకు సహాయం చేస్తానంటున్నాడు! చేదోడు వాదోడంటారు! ఈనాడు సుబ్బులు బ్రతికి ఉంటే

"డక్టరుగారు వచ్చే వేళయింది వారు వచ్చిన తర్వాత వెళ్దాం." అన్నాను.

"అన్నారి మామయ్యేనా నాన్నా! పిల్చుకొచ్చేదా?" అన్నాడు.

నేను వాడికి సమాధానం చెప్పేలోగా అన్నారి కూడా వచ్చాడు. కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా మాస్టారి ముఖంవైపు చూస్తూ నిల్చున్నాడు. అస్పష్టమైన నీలి ఛాయ అతని ముఖాన తొంగి చూసి అంతలోనే అంతర్థానమైంది

"ఏమిటి?" అనడిగాను ఆందోళనతో

"ఏమీలేదు. సాయంకాలానికి స్పృహ వస్తుంది" అంటూ, మళ్లీ ఒక ఇంజక్షనిచ్చాడు ఇంజక్షను చేసినప్పుడు మాస్టారు కొద్దిగా కదిలారేమో నన్పించింది.

"నర్సును పంపమంటావా?" అని ప్రశ్నించాడు అన్నారి.

"మనవల్ల కాదా?" అన్నాను.

"అటువంటి దేమీ లేదు. కాని, కాస్త కనిపెట్టుకుని కూర్చోవాలి" అన్నాడు.

"అయితే నర్సక్కర్లేదులే. సీతారామయ్యను కూర్చోబెట్టి నేను భోజనానికి వెళ్లి వస్తాను. బాబూ! సీతారామయ్యగార్ని పిల్చుకొనిరా." అంటూ మావాణ్ని పంపాను.

సీతారామయ్యను మాస్టారి దగ్గర కూర్చోబెట్టి నేను ఇంటికి బయల్దేరాను, మావాడితో.

"గ్లుకోజ్ టిన్ను, ఉడికొలోన్ సీసా, ఒక చిన్న గిన్నె, విసనకర్ర తీసుకొనిరా .... గిన్నెలో సగం ఉడికోలోన్, సగం నీళ్లు పోసి అందులో గుడ్డ తడిపి నుదుటపైన వేయాలి. ఆరితే తడుపుతుండు .... నేను సాయంకాలం వస్తాను. స్పృహ ఇంకొక రెండు మూడు గంటల్లో వస్తుంది .... స్పృహ రాగానే ఒక బిళ్లయిచ్చి కాసిని గ్లుకోజ్ నీళ్ళు త్రాగించు. ఆకలిగా ఉందంటే పాలు వేడిచేసియ్యి .... బిళ్లలు ప్రతి రెండు గంటల కొకసారి యివ్వాలి ...." అని చెప్పి అన్నారి వెళ్లిపోయాడు.

"అక్కడే ఉండిపోయారేమిటి?" అన్నది మా ఆవిడ.

"నాన్నారి మేస్టారికి జ్వరం తగులుతున్నదమ్మా, స్పృహ కూడ లేదు" అని జవాబు చెప్పాడు మా కామేశం.

"అయ్యో పాపం! ఇక్కడికి తీసుకొస్తే..." అన్నది.

ఎందుకో, ఇవ్వాళ నా మనసు కాస్త కూస్తకూ చలించిపోతున్నది. పుణ్యంకొద్దీ పురుషుడంటారు. దేనివలన ఉత్తమ సహచారిణి లభిస్తుందో!

"అన్నారి కదలించే విషయం చెప్పలేదు. అవసరమైతే డిస్పెన్సరీకే తీసుకెళ్లేవాడు." అన్నాను.

స్నానం, భోజనం ముగించుకొని, కావలసిన వస్తువులతో బయల్దేరాను. అక్కుభొట్లు కొట్లో గ్లుకోజ్, ఉడికొలోన్ తీసుకొని డబ్బివ్వబోయాను.

"మాస్టారికి కావలసిన వస్తువులకు నీవు డబ్బిచ్చే వాడివీను, నేను తీసుకొనేవాడినీనా? నీకు




# నీల్-కాల్ సిరా

సిరాలన్నిటిలోకీ ప్రశస్తమైనది

ఉచితం

నీల్-కాల్ సిరా 2 oz శాటిలు కొన్న వారికి, లక్ష్మీ,గణేశ్, వెంకటేశ్వర, వహీదారహమాన్, స్నానసుందరి మొదలగు పెద్ద సైజు(19" × 14") వర్ణచిత్రములలో ఒకటి యివ్వబడును

కళాపరిషత్ - తెనాలి





"ఏమిటే! ఇంట్లో

అమృతాంజనం లేదా?

మరి నా కీళ్ళ నొప్పులకు ఏం పట్టించను?"

ఏమో ఎప్పుడు అవసరమొస్తుందో, ఎప్పుడూ అమృతాంజనం దగ్గర వుంచుకోవటం ఉత్తమం అమృతాంజనం యింట్లో వుందంటే మీరు నిశ్చింతగా వుండవచ్చు.




అమృతాంజన్ లిమిటెడ్
14/15 లజ్ చర్చిరోడ్డు, మద్రాసు-4
బొంబాయి-1, కలకత్తా-1, న్యూఢిల్లీ-1.

JWT/AM/1877


# సంధ్యా సమాగమం

మతి పోతున్నది !'' అన్నాడు అక్కుళ్ళో ట్కు

అన్నారి సూచనలు పాటించి, మెల్లగా విసురుతూ మాస్టారి దగ్గర కూర్చున్నాను ఏవేవో దుశ్శంకలు కలుగుతున్నై అవి తలెత్తగానే జుగుప్సతో పారద్రోలుతున్నాను వాటి స్థానే గ్లాని కలుగుతున్నది ఏమి జీవితం! వారి దుస్థితికి వగచే శిష్యులు చాలమంది ఉన్నారు వారి అవసరాలకు ఆదుకొనే స్నేహితులు కూడ ఉండి ఉండవచ్చు కాని వీళ్ళందర్నీ మాస్టారేమీ చేయనివ్వరు ఎంత చేసినా, వీళ్లవల్ల ఏమవుతుంది ? ఎదుటివారి హృదయాన్ని స్పందింపజేసే ఆప్యాయత, వారి అస్తిత్వంలోనే తమ కళ్యాణం ఉన్నదన్పించే ఆత్మీయత కంటికి రెప్పలా ఉండే అన్నివిధాల సాన్నిహిత్యం ఎవరు సమర్పించగలరు ? వారి క్షేమానికీ వారి సుఖానికై, వారి ఆనందానికై ఎంతటి అలసటనైనా లెక్కచెయ్యక నిద్రాహారాలు సైతం మాని, వారిని సేవించాలని, వారికి శుశ్రూష చేయాలని కాంక్షించేవా రెవరున్నారు ? అలాంటివా రెవరైనా ఉండి ఉంటే ఈ వృద్ధాప్యంలో మేస్టారి జీవితం ఎంత సుఖంగా, సుగమంగా సాగేది !

మాస్టారు పునర్వివాహం చేసుకోలేదు అసలు మొదటి వివాహమే చేసుకునేవారు కాదేమో !

చాలా సంవత్సరాలక్రితం బామ్మ నోట విన్నాను అదంతా జరిగి చాలా సంవత్సరాలు గడిచిపోయినై. అప్పుడసలు మేమంతా ఎక్కడున్నామో !

చిన్నప్పుడు మాస్టారు ఒకమ్మాయిని ప్రేమించారట ! ఆ అమ్మాయికూడ మాస్టార్ని ప్రేమించిందట ! వీధి బడి నాటిస్నేహం. కాలక్రమాన పరస్పర సాన్నిహిత్యంలో ప్రవర్ధమానమైంది మధుభావనలవలన పోషితమై పెరిగి పెద్దదైంది వయసొచ్చే నాటికి చిగిర్చి, మొగ్గలు తొడిగి నయనానందకరంగా శోభించిందట !

చిన్న నాటినుండి వాళ్ళిద్దరూ చెట్టాపట్టాలు వేసుకొని ముచ్చటగా తిరుగుతుంటే చూసేవాళ్ళకు ఎంత చూసినా చూడాలనే అన్పించేదట !

యౌవనావిర్భవమయ్యే నాటికి సౌందర్య సద్గుణాలలో ఆ అమ్మాయికి సాటిరా గల వారు చుట్టుప్రక్కల ఎక్కడా కన్పించలేదట !

మా మేస్టారుమాత్రం ! రూపగుణాది విశేషాల్లో ప్రవరాఖ్యుణ్ణి మరపించేవారట !

మా బాల్యంలో, మాస్టార్ని గురించిన ఈ కథ ఎంత విన్నా తనివితీరేదికాదు

కాని, విధి విధానం ఇంకోలా పరిణమించింది !

ఆ అమ్మాయి ఐశ్వర్యవంతులింట పుట్టిన పిల్ల మాస్టారికి తిండికి లోటులేదు అంతే మాస్టారి తల్లిగారికి ఆ అమ్మాయిని తన కొడుక్కివ్వమని అడగటానికి సాహసం చాలలేదు మాస్టారు ట్రైనింగ్ పూర్తిచేసి వచ్చేటప్పటికి ఆ అమ్మాయి కలవారింటి కోడలై వెళ్ళిపోయిందట !

వారిద్దరి మనసులలో చిగిర్చి, మొగ్గలు తొడిగిన మమత మనసుల్లోనే మోడై నిల్చిపోయింది

బాల్యంలోనే మాస్టారు తండ్రిని కోల్పోయారట తల్లిని దుఃఖపెట్టటం యిష్టంలేక, ఇంకా తన తర్వాత తమ్ముడొకడుండటంవల్ల, సాంప్రదాయాన్ని పాటించి తనకు తగిన పిల్లను పెళ్ళాడారట! విఙంగా మాస్టారు జీవితంలో చాలా దుఃఖం

అనుభవించారు పెళ్ళయిన కొత్తలోనే తల్లి పోయిం దట తర్వాత, పెళ్ళయి మూడేళ్ళకు భార్య పోయింది పదేళ్ళు పెరిగిన కొడుకు దుర్మరణం పాలయ్యాడు మంచి యవ్వన దశలోనే తమ్ముడు కూడ కాలంచేశాడు ఎన్నిదెబ్బలు ! ఎంతదుఃఖం ! అన్నిటిని సహించి, చిరునవ్వునే సాంత్వనగా పొంది ఆదర్శప్రాయంగా జీవితం గడపశాగారు. ..

మాస్టారికి స్పృహ వస్తున్నట్లున్నది కదుల్తున్నారు కళ్ళు తెరిచారు! నెమ్మదిగా తల ఇటు త్రిప్పి విశ్చలంగా చూస్తున్నారు కళ్ళలో ఎర్రజీర ఇంకా అలాగే ఉన్నది

"మాస్టారూ !" అన్నాను సంతోషంగా

"ఎవరు, నువ్వా !" అన్నారు

నన్ను గుర్తించారు మా మేస్టారు ! సంతోషంతో నా మనసు ప్రఫుల్లమయింది కళ్ళలోనీళ్ళు తిరిగినై

"ఏడుస్తా వెందుక్రా కోతి !" అన్నారు

బాల్యంలో వారు నాకు ప్రసాదించిన బిరుదది !

"ఏడుపుకాదు సంతోషం మాస్టారూ !" అన్నాను.

వారు మందహాసం చేస్తున్నారు ఏమి హాసం! ఎంత కాలమైంది చూసి !

"మిమ్మల్నందర్నీ ఇబ్బంది పెట్టానన్నమాట!" అన్నారు

వారికి మందు యిచ్చాను త్రాగేందుకు గ్లూకోజ్ నీళ్ళు యిచ్చాను

"పట్టి మంచి నీళ్ళివ్వకూడదట్రా !" అన్నారు

అప్పటికి సాయంకాలం నాలుగున్నరయింది రాఘవేంద్ర, అక్కుభొట్లువచ్చారు వాళ్ళను చూసి మాస్టారు మందహాసం చేశారు

"ఎలా ఉంది మాస్టారూ ?" అని పరామర్శించారు మళ్ళీ

"ముసలితనం ! ఇలాంటివాటిని పట్టించుకో కూడదు అన్సారి ఎలాఉన్నాడు ?" అనడిగారు

ఇంతలో అన్సారికూడా వచ్చాడు

"అక్కసంతా తీర్చుకున్నాడ్రా వీడు !" అన్నారు నవ్వుతూ

వారి మాటలకు మేమంతా నవ్వాం ! వారి నవ్వులో ఏదో లోపించినట్లు అన్పిస్తున్నది పూర్వంలా లేదు ఏమై ఉంటుందో !

మాస్టారు పేరుపేరున ఒక్కొక్కరిని గురించి అడిగారు అందరి విషయాలు తెలుసుకున్నారు వారికి తెలిసిన విషయాలు చెప్పారు వారు ఎక్కువగా మాట్లాడటం చూసి, వారికి విశ్రాంతి అవసరం అన్నాడు అన్సారి వారెంత వారించినా వినకుండా మేము నలుగురం బయటికి వచ్చి కూర్చున్నాము సీతారామయ్య, వాళ్ళ షావుకారు జమాఖర్చుల పుస్తకాలు ముందువేసుకొని కూర్చుని ఉన్నాడు మమ్మల్ని చూసి ఆ పుస్తకాలు మూసి ప్రక్కనే పడేశాడు

"ఇందాక ఒక కబురు తెలిసింది " అని, అందరి ముఖాలవైపు సాభిప్రాయంగా చూశాడు రాఘవేంద్ర

ఆ కబురు ఏమై ఉంటుందో తెలుసుకోవాలనే ఉత్సాహం అందరిలోనూ కన్పించింది

"రాజమల్లయ్య గుర్తున్నాడుకదూ ! మాస్టారు కాలేజీలో చేరినకొత్తలో వీరిని సెక్యూరిటీగా పెట్టి వాడు అయిదొందలు అప్పుతీసుకున్నాడట పెళ్ళానికి ప్రాణంమీదికి వచ్చిందన్న మాట ! వాడు దానిని ఆరునెలల్లో తీర్చేటట్లు, తప్పితే మాస్టారు తీర్చేటట్లు షరతు వాడయిపులేకుండా పోయాడు పోయిన ఏడాదినుండి నెలకు ఏభై రూపాయల చొప్పున ఆ అప్పు మాస్టారు తీర్చారుట ! మిగిలిన ఏభై రూపాయలతో నెలంతా గడుపుకున్నారు !" అన్నాడు రాఘవేంద్ర.

ఈ విషయం మాకు కోపాన్ని, బాధనూ కలిగించింది మాస్టారిలాంటి వ్యక్తిని అలా హింసించటానికి వాడి మనసెలా ఒప్పిందోనని ఆశ్చర్యపోయాం చాలా మనస్తాపం కలిగింది ఏభై రూపాయలతో ఖర్చులన్నీ సరిబెట్టుకోవటం, కావలసినవన్నీ సమకూర్చుకోవటం, ఎంతకష్టం ! అందుకే మాస్టారి ఆరోగ్యం అంతగా దెబ్బతిన్నది చాలా శుష్కించింది వారి శరీరం !

"రోగ్ ! ఎక్కడైనా కన్పిస్తే చూడండి, బాగా బుద్ధిచెప్దాం !" అన్నాడు అన్సారి

అన్సారి అలా కోపంగా మాట్లాడాడు కాని, హఠాత్తుగా వాడిముఖం మ్లానమైంది

"ఏమిట్రా, ఏమైంది ?" అనడిగాడు రాఘవేంద్ర

"మాస్టారి ఆరోగ్యం ఊహించలేనంతగా క్షీణించింది మళ్ళీ కోలుకోలేరు మరీ విషమించకుండా ఉంటే చాలు కాని, ఆ నమ్మకమూ కలగటం లేదు " అన్నాడు బాధతో

"నువ్వనే దేమిట్రా?" అన్నాడు అక్కుభొట్ల

"ఇందాక మన వాళ్ళందరికీ టెలిగ్రాం పంపాను మహా ఉంటే ఇంకా మూడునాలుగు గంటలు మించి స్పృహలో ఉంటారు తర్వాత మళ్ళీ స్పృహ తప్పుతుంది మతి చలించటం కూడ జరగవచ్చు " అన్నాడు దిగులుగా

అందరి ముఖాల్లో దైన్యం మూర్తీభవించింది

నా నోట మాట రాలేదు, మాస్టారి స్థితి ఇంత హృదయ విదారకంగా పరిణమిస్తుందని నేను ఊహించలేదు కలలోకూడ ఊహించలేను నా అనే వారు ఎవరూ లేకుండా, వృద్ధాప్యంలో దుస్థితివలన కృశించి, మంచాన పడి, మతి చలించి దుర్భరం !

"మనం చేయకలిగిం దేమీలేదా ?" అన్నాడు రాఘవేంద్ర

"ఏమీలేదు బాధ ఉండదు మధ్యమధ్య బాహ్యస్మృతి పోతుంటుంది శిధిలావస్థ !" అని చెప్పాడు అన్సారి

దారిద్ర్యం, ఒంటరితనం, నిస్సహాయత ! అందులోను దయనీయమైన వృద్ధాప్యంలో !

అందరం కలసి మళ్ళీ మాస్టారి గదిలోకి వచ్చాం మా రాక గమనించి వారుకళ్ళు తెరచారు అన్సారి వారి ఆరోగ్యం పరీక్షించాడు ఇంజక్షనివ్వబోతే మాస్టారు అభ్యంతరం చెప్పారు కాని, అన్సారి క్షమాపణ కోరి మరీ యిచ్చాడు ఇంజక్షను ఇంజక్షనిచ్చిన రెండు గంటలవరకు మాస్టారు బాగానే ఉన్నారు సీతారామయ్య తెచ్చి యిచ్చిన పాలు త్రాగారు సరిగ్గా రాత్రి ఎనిమిది గంటలకు మగతతవచ్చింది అంతే ! వారికి మళ్ళీ స్పృహతప్పింది

మేమందరం ఉసూరుమంటూ బయలుదేరాం సీతారామయ్య కూర్చున్నాడు మాస్టారిదగ్గర అక్కుభొట్ల భోజనంచేసి వచ్చి పన్నెండు గంటలవరకు


శ్రీబాలాంజనేయ ప్రశ్న

సంతానము, రోగములు, గ్రహబాధలు, వివాహం, పారిపోయిన పశువులు, మనుష్యులయొక్క ఆచూకీ, దొంగిలించిన సొమ్ము, వీడిపోయినభార్య మీరు కోరిన 5 ప్రశ్నలకు వెంటనే వ్రాసి పంపగలను. రూ 2 ఎం.ఓ. చేయండి. నెలలవారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము రూ 2. పూర్తిపేరు, జాబువ్రాసిన టైము తెలిపిన చాలును.

హనుమాన్ జ్యోతిషాలయము,
10వ లైను, అరండల్ పేట, గుంటూరు 2



నెర్విటాల్

నరముల బలహీనతకును, రక్తపోటుకున్నూ రామ బాణము 'అనుభవయుక్తముగా చేయబడినది

8 ఔ సీసా 5–75, పోస్టేజి 1–75

ఇండియన్ మెడిసన్ హౌస్,
విజయవాడ-2



మీరు
ఉబ్బసముతో
బాధపడుతూ
ఉంటే
ఎఫాజోన్
వాడండి




తయారీ మరియు పంపకపు దారులు:
జె ఎల్ మోరిసన్, సన్ అండ్ జోన్స్
(ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
బొంబాయి కలకత్తా మద్రాసు ఢిల్లీ

[redacted] JMEY I-TEL

కూర్చుంటానన్నాడు ఆ తర్వాత రాఘవేంద్ర కూర్చుంటా నన్నాడు కానివాడు రాత్రి జాగారం చేస్తే పగలు యింటి పని, ఆఫీసుపని ఇబ్బంది అవు తుంది. వాడి భార్య రోగిష్టి మనిషి; పిల్లలా ఉన్నారు. అందరూ పసివాళ్ళే వేరే దిక్కులేదు వాడు ఇంటి పని చూసుకొని ఆఫీసుకు వెళ్తుంటాడు కాబట్టి వాడిని వారించి నేనే కూర్చుంటానన్నాను.

నేను పదకొండు గంటలకు తిరిగి వచ్చాను మాస్టారు అక్కుళోట్లుతో మాట్లాడుతున్నారు అంతకు ముందే స్పృహవచ్చిందట. వారి నుదుటిపై చెయ్యి వేసి చూశాను. జ్వరంలేదు. తగ్గిపోయింది కాని, చాలా నీరసంగా కన్పిస్తున్నారు. మాటకూడా క్షీణంగా ఉన్నది.

అక్కుళోట్లును పంపించి నేను కూర్చున్నాను. మాస్టారికి దాహం కొంచెం ఎక్కువగానే అవుతున్నది. అడిగినప్పుడల్లా గ్లూకోజ్ నీళ్ళిస్తున్నాను.

మాస్టారు నారాయణను గురించి అడిగారు.

"నారాయణ నాగార్జునసాగర్‌దగ్గర ఉద్యోగం చేస్తున్నాడు. వాడి తమ్ముడు సికింద్రాబాద్‌లో ఉంటున్నాడు వాళ్ళ తాతయ్య ఉండగానే దేవుడి మాన్యం దగ్గర వాళ్ళకూ, రైతులకూ తగాదా ప్రారంభ మైంది ఆ విషయం మీకు తెలిసిందే. అందులో చాలా ఖర్చుచేశారు మాస్టారూ ! తర్వాత ఆయన పోయాడు మగపిల్లలు లేనందువల్ల దాయాదుల తగాదా ప్రారంభమైంది. అదికూడ హైకోర్టు వరకు వెళ్ళింది కాని, అక్కడకూడ వీళ్ళకు విరుద్ధం గానే తీర్పయింది ఆర్థికంగా చాలా చితికిపోయారు. ఆఖరుకు నారాయణ, శ్రీధరం ఆ డాబాయిల్లుకూడ అమ్మేశారు " అన్నాను

"ఎవరు కొన్నారు ?"

"మందరమ్మగారు "

"ఎవరూ !" అని రెట్టించారు ఆశ్చర్యంగా.

"అందరిని ఎరిగున్నారుగా ! పెద్దామె. బాలా త్రిపురసుందరమ్మ గారండీ !" అన్నాను.

నా మాటల్లో చిలిపితనం ధ్వనించింది. మాస్టారు ఒక్కక్షణం నిదానించి చూశారు.

"నీవు కోతివేరా !" అన్నారు చిరునవ్వుతో

మేస్టారి మనసులో మెదిలిన భావం నాకు అవగతం కాకపోలేదు. మాస్టారు ప్రేమించింది నారాయణ మేనత్తనే ! ఆమె అందరిలో చిన్నది పెద్దామె బాలా త్రిపురసుందరి రెండవామె శ్రీ భ్రమరసుందరి మూడవామె అలకరాజసుందరి ఈమే ఆమె !

ఒకసారి చిన్నప్పుడు, మాస్టారు దొడ్లో ఏదో పనిచేసుకొంటున్నారనుకొని, నేనూ, నారాయణ కలిసి వీళ్ళ బాల్యవిశేషాలను గురించి మేము విన్నకథలు ముచ్చటించుకొంటూ కూర్చున్నాము మా మాటలు మాస్టారి చెవిన పడినై !

"ఒరేయ్ శీనూ, నువ్వు పట్టి కోతివిరా!" అన్నారు నన్నుద్దేశించి, నవ్వుతూ

"నేను కాదండి, వీడే !" అన్నాడు నారాయణ

"అవున్రా నీవు కోతివి కాదు కొండముచ్చువి!" అన్నారు

మేమిద్దరం అందలమెక్కినట్లు, ఎంతో సంబర పడిపోయాం !

"[illegible] అన్యాక్రాంత మెలా అయిందిరా ?" అంటూ మళ్ళీ ప్రస్తుత విషయాన్ని గురించి అడిగారు.

"అన్యాక్రాంతం కాలేదు. పంపకం జరిగింది వీళ్ళ నాన్న, వీళ్ళ తాతయ్య ఉండగానే పోయాడు కదూ దానిమీదట ఏవో పేచీలు తెచ్చిపెట్టి దాయాదులు కూడ భాగం పుచ్చుకొన్నారు అదంతా ఎలా జరిగిందో మరి వీళ్ళ తరఫున మొదటినుండి వ్యవహరించే వాళ్ళెవరూ లేకపోయారు జరిగింది తెలుసుకొని అందరూ 'అన్యాయం' అన్నారు కాని ఎవరు మాత్రం చేయకలిగింది ఏమున్నది ?" అన్నాను

మాస్టారు భారంగా నిశ్వసించి కళ్ళు మూసు కొన్నారు నేను అలాగే వినమ్రతతో [illegible] కూర్చు న్నాను.

---

ఒక ప్రఖ్యాత ఐంద్రజాలికుని ప్రదర్శనానికి టిక్కెట్లు చకచక అమ్మేశారు. హాలు కిటకిట లాడి పోతున్నది.

జనం ఏం మాయ జరుగుతుందో అని చూస్తున్నారు. ఇలా వినిపించింది తెర వెనుక నించి:

"సోదరులారా! ప్రస్తుతం ఐంద్రజాలికుడు తన విద్యా మహిమ చేత బొంబాయి వెళ్లుతున్నారని రికార్డు వినిపించింది."

---

గదిలో దీపం నిశ్చలంగా వెలుగుతున్నది రాత్రి వాతావరణం ప్రశాంతంగా ఉన్నది దూరాన్నుండి పిలపిట్ట అరుపు విన్పించింది నిద్రపట్టిందో లేక స్పృహతప్పిందో కాని మాస్టారు నిశ్చలంగా పడి ఉన్నారు నా మనసులో ముసురుతున్న ఆలోచనలు నిద్రను దూరంచేసినై మానవ జీవితంలోని వైవిధ్యం తలచుకొంటుంటే ఆశ్చర్యం కలుగుతుంది ఎంత విచిత్రం ! అన్పిస్తుంది

తెల్లవారుజామున నాలుగ్గంటలకు సీతారామయ్య వస్తే అతనిని కూర్చోబెట్టి నేను యింటికి వెళ్ళాను అవసరాలన్నీ తీర్చుకొని ఏడుగంటలకు తిరిగి వచ్చేటప్పటికి నారాయణ కూడ వచ్చిఉన్నాడు ఈ లోపుగా మేస్టారి కొకసారి తెలివివచ్చి మళ్ళా స్పృహ తప్పిందట

ఆ పగలంతా అలాగే గడచింది స్పృహ వస్తున్నది, పోతున్నది సాయంకాలానికి కాస్త తెరపిచ్చినట్లయింది కాస్సేపు కబుర్లు చెప్పారు మమ్మల్నిచూస్తున్న ఆనందం వారికి కొంత ప్రశాంతత కల్గిస్తున్నదేమో కాని, వారి చూపులు మాత్రం క్రమంగా ఏదో అర్థంగాని మార్పును సంతరించుకొంటున్నది.

సాయంకాలానికి శ్రీధర్, రమేష్ వచ్చారు. మాస్టార్ని చూసి రమేష్ కన్నీళ్ళు పెట్టుకొన్నాడు!

మాస్టారికి, సాయంకాలం దాటినతర్వాత, స్పృహ రాత్రి తొమ్మిదింటికి తెలివివచ్చినట్లయింది. మాట్లాడుతున్నారు కాని మాట్లాడేదేదో వారికే అర్థంగాకుండా మాట్లాడుతున్నారు !

"అలకా ! నీ మూలంగా గోరింటాకుకే ఎక్కడా లేని శోభ కలిగిందిస్మీ !" అన్నారు.

మేస్టారికి మతి చలించింది !

నా గుండెల్ని ఎవరో పిండుతున్నట్లన్పించింది. దుఃఖావేగం ప్రయత్నాన్ని అధిగమించుతున్నది. మంచం ప్రక్క కూర్చుని విసురుతున్నాను నేను. మిగతావాళ్ళు కొంచెం దూరాన ఉన్నారు క్షీణస్వరాన వెలువడిన వారి మాటలు మిగతావాళ్ళకు విన్పించే అవకాశంలేదు. ఎవరూ గమనించలేదు

"ఓరి పిడుగా ! అన్నారు మాత్రం పుస్తకం లోంచి ఎక్కించావా ?" అన్నారు మళ్ళీ.

రాఘవేంద్ర గమనించా డీ సారి ఏమిటని అడి గాడు. పలవరిస్తున్నారన్నాను అందరి ముఖాలు ఉదాసీనంగా ఉన్నాయి. మిగతావాళ్ళను కాస్సేపు విశ్రమించమని చెప్పి నేను ఒక్కడినీ కూర్చున్నాను

ఒంటిగంట ప్రాంతంలో అన్నారి ఎవరో ఒక యువకుణ్ణి, వయసుమళ్ళిన ఒక స్త్రీని వెంటబెట్టు కొచ్చాడు. అక్కడున్న అస్పష్ట కాంతిలోనే ఆమెను చూసి నేను దిగ్భ్రాంతుణ్ణయ్యాను కొంచెం అలసట స్ఫురించినా, ప్రశాంతంగా, నిర్మలంగా ఉన్న ఆమె ముఖంలో వింతకాంతి గోచరించింది ఆమె వదనం లోని తేజస్సూ, ఉదాత్త గంభీరమైన ఆమె స్వరూపమూ, నా మనస్సులో శ్రద్ధాభావాన్ని నింపినై

వాళ్ళిద్దరూ కొన్నిక్షణాలు నిశ్చలంగా మాస్టారి వైపు చూస్తూ నిల్చున్నారు ప్రయత్న పూర్వకంగా ఆమె నిశ్వాసాన్ని ఆపుకోవటం నేను గమనించాను.

"రాముా, దొడ్డమ్మగారింటి కెళ్ళావా నాయనా" అని అడిగిందామె. ఆ యువకుడు జవాబు చెప్పక ముందే మళ్ళా మాట్లాడింది

"వద్దులే. నాయనా, అన్నారి! అబ్బాయికేదైనా ఏర్పాటు చూడు కాస్సేపు విశ్రమిస్తాడు .. తర్వాత ఇద్దరం కలిసే వెళ్దాం, నీవు కాస్సేపు విశ్రాంతి తీసుకో " అన్నది

అన్నారి అతన్ని తీసుకుని బయటికి వెళ్ళిపోయాడు. వాళ్ళు వెళ్ళిపోయిన తర్వాత ఆమె మాస్టారి మంచం సమీపంగా నిలబడి తదేక దృష్టితో వారి ముఖం వైపు చూస్తున్నది ఆమె ఎవరో తెలియదు అంతకు ముందు చూశానా అనే అనుమానం కలిగింది నాకు.

ఇంతలో మాస్టారికి తెలివివచ్చింది

"కాసిని మంచినీళ్ళివ్వరా శీనూ !" అన్నారు క్షీణస్వరంతో

నేను గ్లూకోజ్ కలపబోయాను

"గ్లూకోజ్ వద్దురా! పట్టి మంచినీళ్ళు కావాలి" అన్నారు

"డాక్టరు పట్టినీళ్ళు " అంటూ సంకోచంతో నేను తటాపటాయిస్తూ నిల్చున్నాను

ఆమె గ్లాసు తొల్చి, మంచినీళ్ళు పోసుకొని మాస్టార్ని సమీపించింది అప్పుడు మాస్టారు ఆమెను

చూశారు కొన్ని క్షణాలు అలాగే చూస్తూ ఉండి పోయారు ఆమెకూడ నిశ్చేష్టితగా నిల్చున్నది ! కనుకొలకులనుండి కన్నీటి బిందువులు జారటం చూశాను ఆమె ముఖం నాకు కన్పించటంలేదు

ఆమె ఒకచేత మాస్టార్ని పొదివి పైకి కొద్దిగా లేపి, రెండో చేత్తో మంచినీళ్ళు పట్టింది మంచి నీళ్ళు త్రాగిన తర్వాత తన పైట చెరగుతో వారి మూతి తుడిచి పరుండబెట్టింది

మాస్టారి కన్నుల్లోంచి సంతత ధారగా కన్నీళ్ళు కార్తున్నై న కళ్ళప్పగించి చూస్తూ నిల్చున్నా

కొన్ని క్షణాలు నిశ్శబ్దంగా గడచినై ఆమె మాస్టారి కన్నీరుతుడిచింది ఆమె తల అటూ ఇటూ త్రిప్పి భుజాలతో చెంపలు తుడుచుకోవటం గమనించాను

"నువ్వెలా వచ్చావు అలకా ?" అన్నారు వణుకుతున్న స్వరంతో

నేను స్తంభించిపోయాను ఈమెగారా ? మాస్టారి అలక ? అలకరాజసుందరి ! బాల్యంలో నేనూ, నారాయణ ముచ్చటించుకొన్న కథలలోని నాయిక ఈమేనా ! ఎన్నాళ్ళకు, ఎటువంటి పరిస్థితిలో కలుసుకున్నారు ! విధి చాలా నిష్ఠురమైంది!

హృదయభారం తగ్గేటట్లు రోదించాలన్పించింది ఆవేదన పెల్లుబుకుతున్నది నిశ్శబ్దాన్ని భంగం చేయటం ఇష్టంలేక అతిప్రయత్నంతో నిగ్రహించుకొని, బయటికి వెళ్దామనుకొన్నాను మనసొప్పలేదు ఈ సన్నివేశాన్ని నా స్మృతిలో పవిత్రమైందిగా ఎదిలపర్చుకోవా లనుకున్నాను కన్నీళ్ళు తుడుచుకొని అక్కడే నిల్చున్నాను

"అన్నారి తెలియజేశాడు ఇప్పుడెలా ఉన్నది మీకు ?" అని అడిగిందామె

"ఇప్పుడు చాలా హాయిగా ఉన్నది!" అంటూ మందహాసం చేసేందుకు ప్రయత్నించారు మేస్టారు వారి పెదవులు కొద్దిగా వణికినై !

"అన్నారి తెలివైన డాక్టరు వాడూ నా శిష్యుడే అలకా !" అన్నారు సగర్వంగా

"ఏం చేస్తున్నావురా శీనూ ?" అన్నారు నేను నమిాపించాను

"చూడు అలకా ! వీడి వచ్చినా వీణ్ణి ఆఫలేం ఊరికే చలించిపోతాడు ఆడపిల్లగా పుట్టాల్సింది అప్పుడు వీడూ చాలా అందంగా ఉండేవాడనుకొంటా" అన్నారు

మరొకరెవరో చాలా అందంగా ఉండేవారన్న మాట !

మాస్టారి వదనంలో లజ్జారేఖలు అస్పష్టంగా మసలినై ఆమెగారి కళ్ళు భారంగా క్రిందికి వాలినై కొన్ని క్షణాలుమాత్రమే !

"ఇతనేనా మీ కోతి ?" అన్నదామె మందహాసం చేస్తూ

"అవును మీ కొండముచ్చుతో కలిసి కిచకిచల భాష మాట్లాడుతుండేవాడు !" అంటూ నవ్వారు

ఏమి నవ్వు! ఆ కళ ఏది? ఆనంద తరంగాలను వ్యాపింపజేసే ఆ శక్తి ఏది దానికి ?

"ఈ కోతి మీకు నమస్కరిస్తున్నాడమ్మా !" అన్నాను

ఆమె ఆశీర్వదించింది ఇంతలోనే ఆమెముఖం మలినమైంది ఆందోళన వ్యాపించింది ఆమె మాస్టారి ముఖంవైపు పరిశీలనగా చూస్తున్నది నేనూ చూశాను. మాస్టారికి మళ్ళా మగతవస్తున్నది.

ఇంతసేపూ మాస్టారు అంత తెలివిగా మాట్లాడటం ఆశ్చర్యమే కలిగించింది వారికి లభించిన ఉత్తేజంవల్ల కోలుకుంటారనే ఆశకూడ కలిగింది కాని, ఇంతలోనే మళ్ళా మగత క్రమ్మింది !

ఆమె మాస్టారికి విసురుతూ కూర్చున్నది అన్ని సంగతులు అడిగి తెలుసుకొన్నది రాజమల్లయ్య విషయం విని కళ్ళునత్తుకొన్నది !

పక్షుల కలకలారవం ఎక్కువయింది తెల్లవారవచ్చింది ఆమె వెళ్ళేందుకు లేచింది

"నేను రెండుగంటల్లో తిరిగి వచ్చేస్తాను. అప్పటిదాకా జాగ్రత్తగా చూస్తుండు బాబూ! నేను వచ్చిన తర్వాత యింటికి వెళ్దువుగాని "అన్నదామె

నేను మౌనంగా తలూపాను

తెల్లవారుజామున దాసు, నరసింహం, శ్రీధరంగారు తెల్లవారేటప్పటికి ఊళ్ళో చాలామందికి తెలిసింది మాస్టార్ని ఎరిగున్నవాళ్ళంతా రావటం మొదలుపెట్టారు చూసి వెళ్తున్నారు

అలకరాజసుందరమ్మగారితోబాటు ఆమె పెద్దక్క బాలాత్రిపురసుందరమ్మగారు కూడ వచ్చింది మాస్టారి స్థితి చూసి కన్నీళ్ళుపెట్టుకున్నది ! మాస్టారికీ, వాళ్ళకూ దూరపు బాంధవ్యంకూడ ఉన్నదని గుర్తుకొచ్చింది ఆమె కాస్సేపుఉండి వెళ్ళిపోయింది

హాలీవుడ్ తారలు లెక్కలేనంతమంది భర్తలను కల్గియుండేవారు. పెళ్లయిన నెలలోనే భర్తకు విడ కులిచ్చేవారు ఇట్లాగే ఒక హాలీవుడ్ తారకు క్రొత్తగా వివాహమయింది. తన భర్తను స్నేహితులకు పరిచయం చేస్తూ 'ఇతనే నా కాబోయే మాజీ భర్త' అంది!

ఏడున్నర గంటలకు అన్నారి వచ్చాడు వాడి ముఖాన నిరాశ తాండవించింది అది చూడగానే నా గుండెల్లో దిగులు ఆవరించింది

అన్నారి అక్కడే కూర్చున్నాడు ! మాస్టారి మనసు తరచుగా గతంలోకి పరుగెత్తుతున్నది ఏదో ప్రవాహంలో పడి కొట్టుకొని పోతున్నట్లు, ప్రస్తుత కాల పరిసరాలను అధిగమించి ఎక్కడికో పోతున్న దా మనసు !

"అవునండి కొట్లో కాతాదార్లను రాబట్టినట్లే ట్యుటోరియల్ కాలేజీలో విద్యార్థుల్ని రాబట్టాలి ఒక్కొక్కప్పుడు వాళ్ళ నిర్లక్ష్యం చూస్తుంటే దీదీ గుర్తుండకుండా పోతున్నది చిరేద్దామన్పిస్తుంది గుర్తుంచుకొంటాను" అన్నారొకసారి

"అయ్యో! అంతా కలయిపోయింది" అన్నారు మరొకసారి ఈ మాటలు ఆక్రోశంగా వెలువడినై మగతగా ఉన్నప్పుడు నిశ్చలంగా పడి ఉంటున్నారు కాని ఈస్థితి ఎక్కువసేపు ఉండటంలేదు. స్పృహలో ఉన్నప్పుడు కొద్దిగ మాట్లాడుతారు. కాని, చూస్తూచూస్తూ ఉండగానే వారి స్మృతి మరొకవైపు ప్రవహిస్తుంది అంతకుముందు మాట్లాడుతూ ఉన్న వ్యక్తినే మర్చిపోయి ఏదో మాట్లాడుతున్నారు ?

"అలకా ! అలకా !" అన్నారు అన్నారి చెయ్యి పట్టుకుని

అంతవరకూ శిలా ప్రతిమలాగా తలవంచుకొని కూర్చున్న ఆమె తలెత్తి మాస్టారివైపు చూసింది. ఆమె కళ్ళలో జీరఏర్పడింది రెప్పలు తడిసి బరువుగా ఉన్నట్లున్నవి ! మళ్ళీ తలవంచుకొని కూర్చున్నది.

ఇంతలో రాజమల్లయ్య వచ్చాడు ! వాడిని, వాడి ఆకారాన్ని చూసి మేమంతా ఆశ్చర్యపోయాం. దుస్తులు మాసినై గడ్డం పెరిగింది తల చింపిరిగా ఉన్నది చిక్కి సగమై ఉన్నాడు !

వాడు మాస్టార్ని చూసి వలవలా ఏడ్చాడు !

భార్యకు పురుడొచ్చేముందు పుట్టింటివాళ్ళు పిల్చుకొని వెళ్ళారట సరిగా మందు ఇప్పించలేదు. కాన్పు కష్టమైంది మాస్టారు ఉద్యోగంచేస్తున్న ఊళ్ళో హాస్పటల్లో చేర్పించి రాజుకు తెల్పారట. అక్కడికి వాళ్ళ అత్తగారూరు దగ్గర ఆపరేషన్ చేశారట పిల్లపోయినా, తల్లిదక్కిందని సంతోషించారట కాని ఆమెకూడ తిరిగి కోలుకోలేదట రెండు నెల్ల తర్వాత 'క్షయ' అని తేల్చారట అప్పుడే డబ్బు తీసుకొని భార్యను రాజమండ్రి పిల్చుకెళ్ళాడట ఆమెనుకూడ దక్కించుకోలేక పోయాడు.

పొలం అమ్మకానికి పెట్టాడట ఎవరో కొంటామంటే వాళ్ళపేర రసీదువ్రాసి తమ్ముడికి పంపాడు. వాళ్ళిచ్చే పైకంనుంచి మాస్టారికి ఆరొందలు యివ్వమని వ్రాశాడట వాళ్ళివ్వలేదు ఈ విషయం వీడు వచ్చినతర్వాత తెలిసింది పైకం తీసుకొని బయల్దేరాడు

"ఒరేయ్ ! మాస్టారు కావాలని కట్టబెట్టించిన వారి శిష్యురాలు దక్కలేదు నాకు మాస్టారు చూస్తే ఈ స్థితిలో ఉన్నారు నేను మహా పాపినిరా ! ఈ బ్రతుకు నిరర్థకం !" అంటూ వాపోయాడు.

అన్నారి వాడిని వేరొక గదిలోకి తీసుకెళ్ళి ఒక ఇంజక్షనిచ్చి పడుకోబెట్టాడు

హఠాత్తుగా మాస్టారు "ప్రెజెంట్‌సార్ !" అని అరచారు శక్తినంతా కూడగట్టుకొని అరచినట్లున్నదా అరపు ! అన్నారి ముఖం వాలిపోయింది. గుండె పరిక్షించాడు వాడి కళ్ళలో నీళ్ళునిలవటం గుర్తులేదు నాకు ఈ నాడు చూచాను

అలకరాజ—సుందరమ్మగారు తలెత్తి అన్నారి ముఖంవైపు చూచింది ఆమె ముఖాన కన్నీటి చారికలు స్పష్టంగా కన్పిస్తున్నవి అన్నారి దీనంగా ఆమె వైపు చూశాడు జేబుగుడ్డతో కళ్ళు తుడుచుకొంటూ బయటికివెళ్ళాడు !

బయటినుండి చాలమంది గదిలోకి వచ్చారు. సహాయంపట్టి మా మేస్టార్ని బయటికి తీసికెళ్ళి, క్రింద గడ్డిపడకమీాద పరుండబెట్టారు !

"అలకా !" అంటూ లేవబోయి అలాగే నిరుచుకు పడిపోయారు మా మేస్టారు

ఆఖరి పిలుపు ఆమె విన్నదో లేదో ! నేను ఏడుస్తూ ఆమె ఉన్న గదిలో అడుగుపెట్టాను ఆమె అచేతనంగా క్రిందపడిఉన్నది ! ★